
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 15 నవంబర్ 2022



పెద్దదర్గాలో సీనియర్ సినీనటుడు రామ్‌జగన్ ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న రామ్‌జగన్

కడప అర్బన్ : నగరంలోని ప్రముఖ పెద్ద దర్గాను సోమవారం ప్రముఖ సినీనటుడు రామ్‌జగన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద దర్గా మత సామరస్య ప్రతీక అన్నారు. దర్గాను సందర్శించుకోవడం జీవితం ధాన్యంగా భావిస్తున్నాను అని చెప్పారు. సినీనటుడు రామ్ జగన్‌తో పాటు జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.డి. తాహీర్, సౌత్ ఇండియా అది యువసేన అధ్యక్షులు యూనస్‌బాషా ఉన్నారు. కార్యక్రమంలో రాజా పాండ్యన్, వైసిపి నాయకుడు నరసింహ, పెద్ద దర్గా ముజావర్ అమీర్ పాల్గొన్నారు.

వర్షంతో రైతుల్లో గుబులు

- జిల్లాలో రెండ్రోజులుగా జోరువాన
- వరి నూర్పిడిలో తేమ శాతంపై ఆందోళన
- వేరుశనగ, కంది, పత్తికి తెగుళ్ల బెడద
- ఆందోళనలో జిల్లా రైతాంగం



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

నైరుతి బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ముసురు రూపం దాల్చింది. రెండ్రోజులుగా జిల్లా వ్యాప్తంగా ముసురు ముసుగేయడంతో ఆకాశానికి దారం కట్టిన చందంగా జోరువాన కురుస్తోంది. ఫలితంగా ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ, కంది, ఆముదం, బుడ్డశనగ, పత్తి పంటలు చేతికందే సమయంలో వర్షం కురవడం ఆందోళన కలిగిస్తోంది. ఖరీఫ్‌లో కెసి కెనాల్, బోర్ల కింద సాగు చేసిన వరి, వేరుశనగ నూర్పిడి ప్రక్రియ జోరందుకుంది. పంట నూర్పిడి సమయంలో జోరువాన కురుస్తుండడం రైతుల్లో ఖేదం, మరోవైపు రబీ సీజన్‌లో సాగు చేసిన బుడ్డశనగ ఎదుగుదల దశకు ఉపయోగకరమనే మోదం నెలకొంది. వర్షం ఎక్కువగా కురిస్తే పంటలు తెగుళ్ల బారిన పడే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటువంటి వాతావరణం ముందు నుయ్యి, వెనుక గొయ్యి చందంగా మారినట్లు మారింది. జిల్లాలో 2.75,992 ఎకరాల్లో సాగు ప్రణాళిక సిద్ధమైంది. ప్రధానమైన పంటలు వేరుశనగ, వరి, పత్తి పంటలను సాగు చేయాల్సి ఉంది. వరి సుమారు 63 వేల ఎకరాలు, వేరుశనగ 20,815 ఎకరాలు, పత్తి 25 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. ఖరీఫ్‌లోని పంటల దిగుబడులు చేతికొచ్చే సమయంలో ముసురు ముసుగేయడం ఆందోళన కలిగిస్తోంది. కోత దశకు చేరుకున్న వరి, కంది పంటల దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుత రబీ సీజన్‌లో మూడు వేల ఎకరాల్లో వరి, 27 వేల ఎకరాల్లో వేరుశనగ సాగు చేశారు. ఇటువంటి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్‌లో సాగు చేసిన వరి, వేరుశనగ, పత్తి వంటి వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. జిల్లాలోని ఒంటిమిట్ట సహా జిల్లాలోని 36 మండలాల్లో వందల ఎకరాల్లో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు అనధికారిక సమాచారం. ఏదేమైనా అంతిమంగా మార్కెట్‌లో రైతులకు తీవ్రనష్టం వాటిల్లనుందని చెప్పడంలో సందేహం లేదు. ఖరీఫ్ దిగుబడులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందనే భయాందోళన నెలకొంది. రబీ సీజన్ వేరుశనగ, బుడ్డశనగ సాగుకు అనుకూలమైనప్పటికీ తెగుళ్ల సోకే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలో ఆదివారం నుంచి కురిసిన వర్షపాతం తీరును పరిశీలిస్తే ముసురు ప్రభావం ఏమేరకు నష్టాన్ని మిగల్చినుందో వేచి చూడాల్సి ఉంది. ముసురు ప్రభావం కారణంగా వరి నూర్పిడిలో తేమశాతం పెరిగే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. కడప డివిజన్‌లో సగటున 28 మి.మీటర్లు నమోదైంది. ఒంటిమిట్ట మండలంలో 11.8 మి.మీ, సిద్ధవటంలో 4.0 మి.మీ, చెన్నూరులో 2.4 మి.మీటర్లు నమోదైంది. బద్వేల్ డివిజన్‌లో బద్వేల్‌లో అత్యధికంగా 45 మి.మీ, గోపవరంలో 55.2 మి.మీ బి.మఠంలో 21.2 మి.మీ వర్షపాతం నమోదైంది. జమ్మలమడుగు డివిజన్‌లో సగటున 17 మి.మీటర్లు మాత్ర మే నమోదైంది. యర్రగుంట్ల మండలంలో 10.2, దువ్వూరులో 3.8 మి.మీ మాత్రమే నమోదైంది. పులివెందుల డివిజన్‌లో సగటున 37.8 మి.మీటర్లకు గానూ తొండూరు మండలంలో 10.2 మి.మీటర్లు వర్ష పాతం నమోదైంది. ఈలెక్కన బద్వేల్ డివిజన్‌లోని గోపవరం మండలంలో 55.2 మి.మీటర్లు మాత్రమే నమోదు కావడం గమనార్హం.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- కడప అర్బన్

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ, చైర్ పర్సన్ ఎల్. ఉషారాణి జాతీయ జండా ఆవిష్కరించి వారోత్సవాలు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ బి. నిత్యనంద రెడ్డి, అతిథులుగా కార్పొరేటర్లు బి.ఇ. నాగేంద్ర ప్రసాద్, కె.సూర్యనారాయణ రావు, యం.మల్లికార్జున హాజరయ్యారు. బాలల దినోత్సవంగా సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాలు ముఖ్యపాత్ర పోషించాయని తెలిపారు. గ్రంథాలయాలు ప్రజలను చైత్యన వంతం చేసి ఉద్యమంలో పాల్గొనేలాగే చేశాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 63 గ్రంథాలయాలలో ఈనెల 20 తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డిమాట్లాడుతూ విద్యార్థులు అందరు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్.అమీరుద్దిన మాట్లాడుతూ అన్ని గ్రంథాలయాలలో విద్యార్థులకు సంబంధించిన పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పవన్ కుమార్, బాబ్జి, సురేష్, సుబ్రమణ్యం, జేమ్స్, నవాబ్ జాన్, ఉపాధ్యాయులు, పాఠశాలల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ మహబూబ్ సాహెబ్, హాత్మపూలే ఆశయసాధన సమితి చైర్మన్ బద్వేలు గురుమూర్తి ప్రారంభించారు. కార్యక్రమం గ్రంథాలయ అధికారి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.

టిడిపి నాయకులపై అక్రమ కేసులు దారుణం

కడప అర్బన్ : టిడిపి నాయకులపై పోలీసులు, కార్పొరేషన్ అధికారులు తప్పుడు కేసులు దారుణమని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, నగర అధ్యక్షులు శివకొండారెడ్డి అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం, పోలీసులు, కార్పొరేషన్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి నాయకుల సొంత స్థలంలో అక్రమ రోడ్డు నిర్మాణం వేసిన డిప్యూటీ సిఎం అంజాద్ బాషా తమ్ముడు అహ్మద్ బాషాను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకుల పైన పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పీరయ్య, జిలాని బాషా, మాసాపేట శివ, రవిశంకర్ రెడ్డి, బుఖారి, అంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్ మద్దతు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ కు వినతిపత్రం అందజేశారు.

అరాచకాలను తక్షణమే ఆపాలి : సిపిఎం

కడప అర్బన్ : జిల్లాలో అధికార వైసిపి ప్రత్యర్థి పార్టీల కార్యకలాపాలపై సాగిస్తున్న దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో అరాచకాలు సృష్టించడాన్ని తక్షణమే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికార వైసిపి మూడేళ్ల పాలనా కాలంలో మొదటి ఏడాదిలోని తొలి నెల రోజుల నుంచి ప్రత్యర్థులపై భౌతిక దాడులతో అరాచకాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. మరుసటి ఏడాది నుంచి ఉద్యమ నాయకుల పై షాడోనిగా, నోటీసులు జారీ చేయడం, గృహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులతో కూడిన ప్రజాస్వామిక పద్ధతులను అవలంభించడం దారుణమని పేర్కొన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదనే వాస్తవాన్ని అర్థం చేసుకోవాలని తెలిపారు. ప్రొద్దుటూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇంటిపై రాళ్లదాడి, అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం, కడపలో టిడిపి యువ నాయకులు జమీల్‌ను స్థల పంచాయితీ పేరుతో పిలిపించి దాడికి పాల్పడడం దారుణమని పేర్కొన్నారు.

సయ్యద్ అల్తాఫ్ హుస్సేన్‌పై పీడీ యాక్టు

కడప అర్బన్ : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన నగరంలోని అగాడి వీధికి చెందిన సయ్యద్ అల్తాఫ్ హుస్సేన్ పై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు ఎస్‌పి అన్బురాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు 18 కేసులు నమోదయాయని తెలిపారు. పీడి యాక్ట్ పెట్టాలని ఒఎస్‌డి ద్వారా కలెక్టర్‌కు ప్రతిపాదనలు సమర్పించామని పేర్కొన్నారు. సోమవారం పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు. ముద్దాయి పై అమలు నిమిత్తం సెంట్రల్ జైలుకు అధికారులకు అందజేశామని పేర్కొన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే పీడీ యాక్ట్,గ్రామ బహిష్కరణ ఉంటుందని తెలిపారు.

సంఘం బలోపేతానికి కృషి చేయాలి

కడప అర్బన్ : నూర్‌బాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు రసూల్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని ఎంబిసి కార్యాలయంలో నూర్‌బాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రసూల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా మాట్లాడుతూ సమస్యలు ఏవైనా సంఘం దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా వేంపల్లి అమీర్‌షాను, యూత్ విభాగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా సుంకేసుల జావిద్ హుస్సేన్‌ను నియమిస్తూ నియమాక పత్రాలను నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రెడ్డయ్య, జిల్లా నాయకులు బారా హుస్సేన్ రసూల్, సాయి, హుస్సేన్ పాల్గొన్నారు.

పవన్‌కు కడుపు మంట ఎందుకు? :వైసిపి

కడప : ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తుంటే పవన్ కళ్యాణ్ కు ఎందుకు కడుపు మంట అని వైసిపి కడప సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి, అఫ్జల్ ఖాన్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్లుండి గుడ్డివాడిలా నటిస్తున్నారని విమర్శించారు. జగనన్న కాలనీలో నిర్మాణ పనులు శం వేగంగా సాగుతుంటే లబ్ధిదారులను రెచ్చగొట్టటానికి పవన్ విజయనగరం జిల్లా గుం కలాంలో పర్యటించారన్నారు. ప్రభుత్వంపై నిందలు వేసి రాజకీయంగా లబ్ధి పొందాలనుకుంటున్నారన్నారు.

పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - కడప అర్బన్



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మనోహర్

పెండింగ్‌లో ఉన్న క్లాప్ డ్రైవర్లకు రెండు నెలలు, స్వచ్ఛభారత్ కార్మికులకు ఏడు నెలలు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే మంజూరు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో వేతనాల విషయాలపై కలెక్టర్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛ భారత్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా జమ్మలమడుగు పంచాయతీ బొమ్మీపల్లి పంచాయితీలో మే నుంచి వేతనాలు రావడం లేదని తెలిపారు. కార్మికుల కుటుంబాలు పూట గడవక ఇబ్బందులు పడుతున్నాయని వాపోయారు. పెండింగ్‌లో ఉన్న క్లాప్ డ్రైవజర్లకు రూ.10వేలు మించి ఎవరికి ఇవ్వడం లేదని చెప్పారు. జీవో నంబర్ ప్రకారం రూ.18 వేలు ఇవ్వాల్సి ఉండగా అలా వేతనం ఇవ్వాడం లేదని చెప్పారు. ఇప్పటికీ దాదాపు రెండు నెలలు దాటి మూడు నెలలు అవుతోందని చెప్పారు. వెంటనే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి. ఎం.ఓబులేసు పాల్గొన్నారు.

ఇసుక కొరత రాకుండా చర్యలు : కలెక్టర్

కడప : జిల్లాలో ప్రభుత్వం చేపట్టే నిర్మాణాలకు, ప్రజా అవసరాలకు ఎలాంటి కొరత లేకుండా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్‌ఎస్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఇసుక రీచ్‌ల నుంచి ప్రజల అవసరాలకు సరిపడా ఇసుకను సేకరించి స్టాక్ పోయింట్లలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. మండల వారీగా మ్యాపింగ్ చేసి అందుబాటులో ఉన్న రీచ్‌ల నుంచి ఇసుకను సేకరించి వినియోగదారులకు సరఫరా చేయాలన్నారు. ప్రజావసరాలకు ఇసుక కొరత లేకుండా చర్యలు చేపట్టడంలో సంబంధిత అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ఇసుక రీచ్‌లలో లభ్యత తక్కువగా ఉంటుందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో వినియోగదారులకు ఎలాంటి కొరత లేకుండా అన్ని ఇసుక డిపోలలో నిల్వలు పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జెసి సాయికాంత్ వర్మ, మైన్స్ శాఖ డిడి వెంకటేశ్వర్లు, డిటిసి మీరాకుమార్, పర్యావరణ కాలుష్య నియంత్రణ బోర్డు అనలిస్ట్ సునీల్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గ్రౌండ్ వాటర్ డిడి కరీముల్లా బాషా, మైన్స్ శాఖ ఏడీ పాల్గొన్నారు.

జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ పోస్టర్ ఆవిష్కరణ

కడప : అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఆడా) ఆధ్వర్యంలో బద్వేలు నియోజకవర్గంలో గోపవరం మండలం, గోపవరం గ్రామ పొలంలోని 30.42 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ విజయ్‌రామరాజు ఆవిష్కరించారు. తక్కువ రేటుతో సొంత ప్లాట్లు అన్ని మౌలిక సదుపాయాలతో విశాలమైన రోడ్లు, అహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేశారని చెప్పారు. దరఖాస్తుదారులకు కంప్యూటర్ ద్వారా పారదర్శంగా లాటరీ పద్ధతిలో ప్లాట్ కేటాయింపు తరువాత నగదు చెల్లింపు ప్రక్రియ ఉంటుందన్నారు.

టోర్నమెంట్‌కు కెఎస్‌ఆర్ఎం విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - కడప అర్బన్



మాట్లాడుతున్న చంద్ర ఓబుల్‌రెడ్డి

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు కెఎస్‌ఆర్ఎం విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ఎమ్‌డి డాక్టర్ చంద్రఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో మీడియాతో మాట్లాడారు. ఎంపికైన తమ కళాశాల విద్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూని వర్సిటీ టోర్నమెంట్ జెఎన్‌టియుఎ కళాశాల తరపున ప్రాతినిధ్యం వహించడం హర్షనీయమని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. సమావేశంలో కళాశాల కరస్పాండెంట్, ట్రెజరీ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ వి .ఎస్ .ఎస్ మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, వంశీ నాయక్ పాల్గొన్నారు.

ఉచిత మధుమేహ శిబిరాలు విజయవంతం

కడప అర్బన్ : వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా ప్రజలలో షుగరు వ్యాధి గురించి అవగాహనను పెంపొందించేందుకు, షుగరు వ్యాధితో బాధ పడుతున్న వారికి సహాయాన్ని అందించేందుకు అవ్వారు హాస్పిటల్ వారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24 ప్రాంతాల్లో సోమవారం ఉచిత డయాబెటిక్ క్యాంపులు నిర్వహించారు. అవ్వారు హాస్పిటల్ నుంచి ప్రముఖ వైద్యులు డాక్టర్ అర్జున్‌కుమార్ అవ్వారు మాట్లాడుతూ దాదాపు 3 వేల మందికి ఉచితంగా షుగరు పరీక్ష నిర్వహించామని చెప్పారు. 30 మందికి మొదటి సారిగా షుగరు వ్యాధి ఉన్నట్లు గుర్తించామని, కొంత మంది రోగులలో షుగరు వ్యాధి అసాధారణ స్థాయిలో ఉన్నట్లు గుర్తించి, అటువంటి వారికి ఉచితంగా నాణ్యమైన మందులను కూడా అందించాం అని తెలియజేశారు. అవ్వారు హాస్పిటల్ లో షుగర్ వ్యాధి ఉన్న వారికి అత్యంత నాణ్యమైన చికిత్స, అనేక రకాల రాయితీలు అందిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కడపలో ఐ క్యూ సినిమా యూనిట్ సందడి

కడప అర్బన్ : కెఎల్‌పి మూవీ మేకర్స్ నిర్మించిన ఐ క్యూ సినిమా యూనిట్ శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో సందడి చేసింది. హీరో సాయిచరణ్, హీరోయిన్స్ పల్లవి, ట్రాన్సీ విద్యార్థుల మధ్య సందడి చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్ మాట్లాడుతూ కడప అమ్మాయి హీరోయిన్‌గా నటించడం హర్షనియమన్నారు. హీరో, నిర్మాత, రచయిత ఇలా అందరూ రాయలసీమ వాసులే ఉండడం సంతోషంగా ఉందని చెప్పారు. కాబట్టి తప్పక వీరిని ఆశీర్వదించి సినిమా ను హిట్ చేయాలని పిలుపునిచ్చారు.

నేటి బాలలే రేపటి పౌరులు

సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత

ప్రజాశక్తి - విలేకరులు



బాలబాలికలతో జడ్జి కవిత, ఎస్ఎస్ఎ పిఒ ప్రభాకర్‌రెడ్డి

నేటి బాలలే రేపటి పౌరులు అని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. డిఎల్‌ఎస్ఎ ఆధ్వర్యంలో కడప నగరంలోని ప్రభుత్వ బాలుర వసతిగృహం, ఎర్రముక్కపల్లిలోని మున్సిపల్ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు పిల్లల ఆరోగ్య విషయాల పట్ల, అభ్యసించే విద్య పట్ల తగు జాగ్రత్తలు వహిస్తూ ఉన్నప్పుడు వారు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వీలవుతుంది అన్నారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. ఆటల పోటీలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం పర్యవేక్షణ అధికారి వీరయ్య, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, మండల విద్యాధికారి నారాయణ, ఉపాధ్యాయులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **కలసపాడు :** మండల కేంద్రంలోని ఉన్నత, బాలికల ఉన్నత, రామాపురం హైస్కూల్, శంకవరం హైస్కూల్, సెయింట్ ఆంటోని ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల చైర్మన్ చిత్తా బాల్‌రెడ్డి, జయమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్ చిత్త ప్రభావతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పిఇటిలు ప్రసాదరావు, కోమల మేరీ పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** పట్టణంలోని శ్రీ వెంగమాంబ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం పాఠశాల డైరెక్టర్ గుర్రం పుల్లపునాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ నాగలింగేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దిలీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సెయింట్ ఆంటోనీస్ స్కూల్‌లో** బాలల దినోత్సవం వేడుకలు ప్రిన్సిపల్ సునందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాల బాలికలు వివిధ రకాల వేష ధారణలతో అందరినీ ఆలరింపజేశారు. సాంస్కృతి కార్యక్రమాలు ముఖ్య ప్రదర్శనలు ఆట పోటీలకు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సుధీర్‌రెడ్డి, నాగరాజు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **పవన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో..** బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. **వల్లూరు :** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెహ్రూ యువ కేంద్ర వ్యవస్థాపక, బాలల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి కె.మణికంఠ, మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ జూటూరు విజయ్ కుమార్, పాఠశాల ప్రత్యేక అధికారిని నసీం మునిషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల రూరల్ :** పట్టణంలోని గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారో త్సవాలను ప్రారంభించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై నెహ్రూ చిత్రపటానికి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్, అంజుమన్ కమిటీ అధ్యక్షులు రాజీవ్ బాషా, పవన్ కుమార్, శ్రీనివాసులు, ఖాజావలి పాల్గొన్నారు. **లక్ష సాధనకు ఆత్మవిశ్వాసం అవసరం..** జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎం. వివేకానంద రెడ్డి అన్నారు. సోమవారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యా సంస్థలలో బాలల దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎలక్ట్రానిక్ వస్తువులకు బానిసలు అవుతున్నారని, దీనివలన దుష్ఫలితాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ విజేతలు విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, డీన్ శివకుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న వివేకానందరెడ్డి



పవన్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు



పోరుమామిళ్ల : వెంగమాంబ పాఠశాలలో కరెస్పాండెంట్‌తో చిన్నారులు

నృత్య పోటీల్లో 'శ్రీ వైష్ణవి' విద్యార్థులు

పోరుమామిళ్ల : బెంగళూరులోని అంబేద్కర్ భవన్ ఎలహంకలో నిర్వహించిన జాతీయ స్థాయి నృత్య సంగీత పోటీలలో శ్రీ వైష్ణవి సిబిఎస్ఇ స్కూల్ విద్యార్థులు నృత్య, సంగీత కార్యక్రమంలో పాల్గొని మొదటి బహుమతి పొందారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించి పోతున్న అడవి జాతి సంప్రదాయాల్ని ఒక నృత్య రూపంలో పిల్లలు ప్రదర్శించారని చెప్పారు. డాన్స్ మాస్టర్ దిలీప్ , సంగీతం మాస్టర్ నాగరాజు ముఖ్య పాత్ర వహించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మల్లికార్జున పాల్గొన్నారు.

నారా లోకేష్‌తో 'మేము సైతం'

కడప అర్బన్ : మంగళగిరిలోని నారా లోకేష్ స్వగృహంలో కడప నగర మైనార్టీ నాయకులు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి జియా ఉద్దీన్ కలిశారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 2023, జనవరి 27 చిత్తూరు నుంచి ఇచ్ఛాపురం వరకు మొదలు పెట్టనున్న మహా పాదయాత్ర లో లోకేష్‌తో కలసి నడవటానికి యావత్ తెలుగుయువత సిద్దంగా ఉన్నామని జియాఉద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ముస్లిమ్ కడప మైనారిటీ నాయకులు సయ్యద్ జాఫర్ నారా లోకేష్‌కు పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని బహు కరించారు. 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్, 30వ డివిజన్ ఇన్‌ఛార్జి జహీర్ శాలువ, టోపీని బహుకరించారు. కార్యక్రమంలో నగర మైనారిటీ యువత తాజుద్దీన్, అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

ఆర్ఆర్‌పై కేసు అన్యాయం



మాట్లాడుతున్న కొమరా వెంకట నరసయ్య

ఒంటిమిట్ట: టిడిపి రాయచోటి నియోజక వర్గఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ రమేష్‌రెడ్డిపై కేసు బనాయించడం అన్యాయమని, వైసిపి నాయ కులు, పోలీసులు దాష్టికమని టిడిపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆయన స్థానిక హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం, నాయకులు టిడిపి కార్యకర్తలపై, నాయ కులపై ధమన కాండ నిర్వహిస్తున్నాని చెప్పారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి, నాయకుల ఆకృత్యాలకు అడ్డు ఆపు లేకుండా పోయిందని వాపోయారు. వైసీపీ వైసిపి ప్రభుత్వానికి పోలీసులు ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విమర్శించారు. రమేష్ రెడ్డి కేవలం రెండు ఎస్‌సి కుటుంబాల మధ్య భూ తగాదాలు పరిష్క రించేందుకు ప్రయత్నం చేశారని చెప్పారు. వైసిపి నాయకులు ఆయనపై ఎస్‌సి ఎస్‌టి కేసు నమోదు చేయించడం నీచమైన చర్య అని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ఈ నాయకులకు బుద్ధి చెపారని ఆయన తెలియజేశారు. సమావేశంలో నియోజకవర్గం నాయకులు హరినాథ్ రెడ్డి, షఫీ విన్నురెడ్డి పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయాలను సాధిస్తాం : కాంగ్రెస్

కడప : పండిట్ నెహ్రూ ఆశయాలను సాధిద్దామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు వై. విష్ణు ప్రీతం రెడ్డి పిలుపునిచ్చారు. భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని సోమవారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా చైర్మన్ కులాయప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ పండిట్ నెహ్రూ జయంతిని చిల్డ్రన్స్ డే గా నిర్వహించుకుంటామని చెప్పారు. ఆరు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా విద్య నేర్చుకోవాలనే నిబంధన విధించారన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా చైర్మన్ నూకల చిన్న కులయప్ప, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, సత్తార్, విజయ్ ,చార్లెస్ ఆరిపుల్లా, ప్రసాద్ గౌడ్, అయ్యవారయ్య, సాదికల్లి, ఎరుకలయ్య, ప్రసాద్, శ్యామలాదేవి, గౌరీ, లోకేశ్వరి, సంతోషి, సూర్యుడు, ఆనంద్, పుల్లయ్య, వేణుగోపాల్, పాల్గొన్నారు.



ఛాంపియన్‌గా నిలిచిన నయీమ్ ప్రదర్శన

ఛాంపియన్‌గా నయీమ్

కడప : కడప నగరం చిన్న చౌక్ లోని ఆదిత్య కల్యాణ మండపంలో ది కడప బాడీబిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉభయ జిల్లాల బాడీ బిల్డింగ్ పోటీలలో ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్‌గా కడపకు చెందిన నయీమ్ నిలిచినట్లు ది బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూనె నగేష్, కార్యదర్శి షేక్ యునుస్ బాష తెలిపారు. రన్నరఫ్‌గా రాయిచోటికి చెందిన పఠాన్ యూసఫ్ అలీ ఖాన్, బెస్ట్ పోసర్‌గా అబ్దుల్ రెహమాన్ నిలిచినట్లు తెలిపారు. నయీమ్‌కు ఛాంపియన్‌షిప్ ట్రోఫీని 30వ డివిజన్ కార్పొరేటర్ షఫీ, యువ పారిశ్రామికవేత్త హరీష్, యువ నాయకులు గుంటి నాగేంద్ర, వైసిపి అసోసియేషన్ చీఫ్ పాట్రన్ కుమార్, యువ నాయకులు ఆదిత్య, అంతర్జాతీయ రెఫరీ ఈశ్వర్, అసోసియేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ తాహిర్, ముఖ్య ప్రతినిధులు బహుకరించారు. పోటీలలో దాదాపు 105 మంది బాడీ బిల్డర్లు వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల నుంచి పాల్గొన్నట్లు తెలిపారు.

20న పద్మశాలీయుల వన భోజనం

కడప అర్బన్ : ఈ నెల 20న మద్రాసు రోడ్డు పద్మశాలి భవన్ కళ్యాణ మండపంలో సంఘీయుల ఆధ్వర్యంలో శ్రీ భద్రావతి భావనారాయణ స్వాములవారి కల్యాణోత్సవం, వన భోజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అవ్వారు వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలీయ కుటుంబసభ్యులంతా పాల్గొనాలని పేర్కొన్నారు.

చేనేతలకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి - మైలవరం

చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు, అర్హులైన ప్రతి ఒక్కరికి ముద్ర రుణాలివ్వాలని ఎపి చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఆ మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ మాట్లా డుతూ ప్రస్తుతం చేనేత కార్మికులు గుర్తింపు కార్డు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులుగా మిగులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలిక గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నా నెలలు తరబడి సర్వేల పేరుతో అర్హులుగా గుర్తించడం కోసం నెలల పాటు సమయం చేస్తున్నారన్నారు. గుర్తింపు కార్డు లేకపోవడంతో ముద్ర రుణాలు మంజూరు చేయడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులివ్వాలని కోరారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు సంజీవ రాయుడు, ధనుంజయ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



చేనేతలకు మద్దతుగా నిరసన తెలుపుతున్న నాయకులు

కుష్టు రోగులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

క్షయ, టిబి, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు పౌష్టి కాహారాన్ని తప్ప కుండా తీసుకోవాలని జమ్మలమడుగు ఏరియా హాస్పిటల్ సూపరిం టెండెంట్ డాక్టర్ పుల్లయ్య సూచించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా సోమవారం ఆయన వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ సరళాదేవి టిబి పేషెంట్లకు బెల్లం, పల్లీలు, శనగలు, నూనె, ఉప్మా రవ్వ, ఖర్జూర, గోధుమపిండి, సొద్దలు, రాగి పిండి వంటి ఆహార వస్తువులు అందించారని తెలిపారు. అలాగే ఐసిటిసి కౌన్సిలర్ ప్రతాప్‌కుమార్ కూడా పౌష్టికాహారాన్ని అందించారు. కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ రవికుమార్, ఎంపిహెచ్ఎస్ చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక, నందకిషోర్ పాల్గొన్నారు.


రోగులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న డాక్టర్ పుల్లయ్య

విద్యార్థులకు రాయితీతో బస్సు పాసులు

ప్రజాశక్తి - వేంపల్లె

భవిత కేంద్రంలో మానసిక విభిన్న ప్రతిభావంతులకు రాయితీతో కూడిన బస్సు పాసులు పంపిణీ చేశారు. వేంపల్లెకు చెందిన సింగారెడ్డి గీతాంశ పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్థానిక భవిత కేంద్రంలోని విద్యార్థులకు బస్సు పాసులు అంద జేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి ప్రతినిధి రాజ శేఖరరెడ్డి మాట్లా డుతూ పులివెందుల డిపో మేనేజర్ ఉమా మహే శ్వరరెడ్డి ఆదేశాల మేరకు భవిత కేంద్రంలోని విద్యార్థులకు 50 శాతం రాయితీతో ఉన్న పాసులను అందజేసినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన సింగారెడ్డి రజనీకాంత్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఐఇఆర్‌టిలు యశోద, రామాంజనేయులురెడ్డి, ఆనంద్, సింగారెడ్డి సుకన్య, రజనీకాంత్‌రెడ్డి, విద్యార్థులు, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


పాసులు అందజేస్తున్న ఆర్‌టిసి ప్రతినిధి

రూ.25 లక్షలతో సిసి రోడ్లు

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీకి మంజూరైన సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దనూరు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పంచాయతీకి, ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. సిసి రోడ్లు ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.25లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ప్రతి వీధిలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రమణారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ యాదవ్, మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి గురుమోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

పులివెందుల రూరల్ : సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సిబ్బందికి సూచించారు. పట్టణంలోని పలు సచివాలయాలను సోమ వారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఇతర రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సచివాలయ వాలంటీర్ ద్వారా చేపట్ట బోయే ఎస్‌డిజి హౌసింగ్ సర్వే ను నిర్ణయించిన సమయంలో పూర్తి చేయాలన్నారు.

దాల్మియా సిమెంట్ పరిశ్రమకు పొడిచెత్త తరలింపు

జమ్మలమడుగు : నగర పం చాయతీ పరిధిలోని పొడిచెత్తను దాల్మియా సిమెంట్ పరిశ్రమకు తరలిస్తున్నట్టు జమ్మల మడుగు నగర పం చాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూరుబాషా తెలిపారు. పట్టణం లోని కంపోస్ట్ యార్డ్ నుంచి సోమవారం పొడి చెత్తను తరలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టు కింద పొడి చెత్తను తరలిస్తున్నా మని తెలిపారు.

మంచినీటి పైపులైన్ నిర్మాణానికి భూమిపూజ

చాపాడు : చాపాడు జడ్‌పి హైస్కూల్ వరకు నూతన పైపు లైన్ ఏర్పాటుకు సోమ వారం భూమి పూజ చేశారు. ఈ పనులను రూ.ఐదు లక్షల మం డల నిధు లతో చేపట్ట నున్నారు. కాంట్రాక్టర్ మాజీ ఎంపి టిసి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పనులు ప్రారం భించారు. జడ్‌పిటిసి భర్త శాంతరాజు, సర్పంచు మహబూబ్బి పాల్గొన్నారు.

తొలి ప్రధాని నెహ్రూకు ఘన నివాళి


వేంపల్లెలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

పజాశక్తి - వేంపల్లె

స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు సోమవారం ఘన నివాళులర్పించారు. నెహ్రూ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసిరెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, నరసింహారెడ్డి, రామకృష్ణ, సుబ్ర హ్మణ్యం, చెన్నకేశవ, బద్రీ, రాఘవయ్య, సుబ్బరాయుడు, శివ, వెంకటేష్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : క్రమశిక్షణతో విద్యను అభ్యసించడంతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని బాలాజీ హైస్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. స్థానిక బాలాజీ హైస్కూల్‌లో నెహ్రూ జయంతి సందర్భంగా సోమవారం బాలలదినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఒ ప్రసాద్ రెడ్డి, బిఇడి ప్రిన్సిపల్ భరత్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సూర్యమిత్ర మాట్లాడారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. **వేంపల్లె** : దేశ భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉండేందుకు విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని అయా పాఠశాలల కరస్పాండెంట్లు కోరారు. సోమవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేంపల్లెలోని ఉషాకిరణ్, శ్రీచైతన్య, నారాయణ, శ్రీనివాస, గ్రంథాలయ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ ఉర్దూ, బాలుర, బాలికల పాఠశాల, శ్లోకా పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయా పాఠశాలల్లో మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి, శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, శ్రీనివాస్ పాఠశాల కరస్పాండెంట్ కేశవులు, శ్లోకా పాఠశాల కరస్పాండెంట్ నవనీశ్వరరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజీనేయులు, పిఆర్ఒబాల నారాయణ, గ్రంథాలయ అధికారి వనజా కుమారి, నారాయణ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, ఉర్దూ పాఠశాల హెచ్ఎం పర్వీన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం పట్టణంలోని గ్రంథాలయంలో మానవత చైర్మన్ కొండారెడ్డి ప్రారంభించారు. ముందుగా తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రమణప్ప సత్రం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కృష్ణకిషోర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత తహశీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శంకర్ నాయక్, పాఠకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పుస్తక పఠనం విద్యార్థులకు ఎంతో అవసరమని ఎంఇఒ సావిత్రమ్మ పేర్కొన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం పుట్టపర్తి నారాయణాచార్యుల శాఖ గ్రంథాలయంలో కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ఎంఇఒ సావిత్రమ్మ, కవి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి టి.తిరుపతమ్మ, జగన్మోహన్, గ్రంథాలయ సిబ్బంది హెల్పర్ గంగాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాపాడు : శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ అధికారి శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. నెహ్రూ చిత్రపటానికి ఎంఇఒ రవిశంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉర్దూ హైస్కూల్ హెచ్ఎం ఫయాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు అజీజ్‌అహ్మద్, బిడిసి రవిశంకర్ రెడ్డి, భైరవుడు, ఉర్దూ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : జెఎన్‌టియు కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ జి.ఎస్.ఎస్.రాజు అధ్యక్షతన, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో పాత ఎమ్మెల్యే కార్యాలయంలో, రైడ్స్ సంస్థ ఆధ్వర్యంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ హఫీజ్, కాంట్రాక్టర్ కొంగనపల్లి రవికుమార్, కో-ఆప్షన్ చంద్రమౌళి, రసూల్, వైసిపి విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షులు పోరెడ్డి జస్వంత్‌రెడ్డి, రైడ్స్ సభ్యులు, జెఎన్‌టియు వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. **దువ్వూరు :** గ్రంథాలయ శాఖలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం అధికారి కె.శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమాలు ఈనెల 20వరకు కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా దువ్వూరు సర్పంచు దండు చెంద్రాయుడు హాజరయ్యారు. సర్పంచు బాల దినోత్సవ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. **ముద్దనూరు :** గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని ఎంఇఒ విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో ఆయన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు రాజశేఖర్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

రైతులకు రూ.11 కోట్ల రుణాలు : చైర్మన్

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె రైతు సేవా సహకార బ్యాంకు ద్వారా 15,140 మంది రైతులకు రూ.11 కోట్ల వివిధ రకాల వ్యవసాయ రుణాలను అందజేశామని సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ పాలగిరి వేమారెడ్డి పేర్కొన్నారు. 69వ సహకార వారోత్సవాల సందర్భంగా సోమవారం బ్యాంకు ఆవరణలో జెండా ఆవిష్కరణ చేపట్టి, రైతులతో కలిసి సహకార ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక, సాధారణ వ్యవసాయ రుణాలను బ్యాంకు ద్వారా అందజేస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రూ.1.40 కోట్ల ఆప్కాబ్ నిధులతో సొసైటీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మమయ్య, కో-ఆపరేటివ్ సొసైటీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ బిపి సుగుణ, సొసైటీ సిఇఒ జాన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జయరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రామ్మోహన్‌రెడ్డి, త్రిసభ్య కమిటీ సభ్యులు గంగులయ్య, మహేష్, వెంకటరెడ్డి, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.


చాపాడు : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, రైతులు

బ్రహ్మంగారిమఠం : సహకార వారోత్సవాల సందర్భంగా సోమవారం సోమిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటీ చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, డైరెక్టర్స్ బసిరెడ్డి బాలిరెడ్డి, పుట్టా ఓబయ్య, సిబ్బంది జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు రామయ్య, సిఇఒ రామిరెడ్డి, గంగాధర్, ఓబయ్య, అనిల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే


లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

జమ్మలమడుగు : క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొ న్నారు. స్థానిక 4వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళారీ వ్యవస్థ ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించాలనే ఆలోచనతో వాలంటరీ, సచి వాలయ వ్యవస్థను సిఎం తీసుకొచ్చారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో పూర్తి మెజార్టీ ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. నగర పం చా యతీ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల చైర్‌పర్సన్ బడిగింజల విజయ లక్ష్మి, వార్డు కౌన్సిలర్ లక్ష్మీ పుల్లమ్మ, వైసిపి నాయకులు బడిగింజల చంద్ర మౌళి, డైరెక్టర్ మార్పుల్ శ్రీను పాల్గొన్నారు.

కెజిబివికి కంప్యూటర్ వితరణ


చాపాడు : స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు రూ.40 వేలు విలువ చేసే కంప్యూటర్‌ను విశ్వనాథపురానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇరగంరెడ్డి కార్తీక్‌రెడ్డి సోమవారం వితరణ చేశారు. ఎంఇఒ రవిశంకర్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిపి లక్ష్మయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులున్న పాఠ శాలకు కంప్యూటర్‌ను కార్తిక్‌రెడ్డి వితరణ చేయ డం హర్షణీయమన్నారు. కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ కస్తూర్బా విద్యార్థులకు తమ వంతు సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. బాలికలు అన్ని రం గాల్లో రాణించాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.పదివేల నగదు బహుమతిని అందజేస్తామన్నారు. అలాగే మండల వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు నగదు బహుమతి అందజేస్తామన్నారు. అనం తరం పాఠశాల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి దాత కార్తీక్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి భర్త శాంతరాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రామ్మో హన్‌రెడ్డి, ఎన్ ఓబాయపల్లి ఉపసర్పంచు వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కంప్యూటర్‌ను అందజేస్తున్న ఎంపిపి, కార్తీక్‌రెడ్డి

ఆస్పత్రికి ఐసియు బెడ్, వీల్‌చైర్ వితరణ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

స్థానిక ప్రభుత్వాసుపత్రికి వైసిపి నాయకులు, కాంట్రాక్టర్ ముద్రా అమర్నాథ్‌రెడ్డి ఐసియు బెడ్, ఫ్లెక్సిబుల్ వీల్ చైర్ వితరణ చేశారు. వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి మల్కిరెడ్డి హనుమంతరెడ్డి సమక్షంలో సోమవారం సూపరింటెండెంట్ పుల్లయ్యకు వాటిని అప్పగిం చారు. ఈ సందర్భంగా అమ ర్నాథ్‌రెడ్డి మాట్లా డుతూ తన తండ్రి భీమారెడ్డి (వెంకట రమణారెడ్డి) జ్ఞాపకార్థం వీటిని ఆసుపత్రికి అందించానన్నారు. తమ తండ్రి సేవా దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని రోగులకు సహకారాన్ని అందిస్తున్నానన్నారు. హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ బొమ్మేపల్లి గ్రామంలో వైసిపి గెలవడానికి భీమారెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రస్తుతం ఆయన మనముందు లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. అమర్నాథ్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. సూపరింటెండెంట్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిని గుర్తించి ఎంతో విలువైన వాటిని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముద్రా ఆదినారాయణరెడ్డి, బాలనాగిరెడ్డి, బొమ్మేపల్లి సర్పంచు రామనాథ్‌రెడ్డి, వైసిపి నేత జి.ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి గ్రేడ్ వన్ ఫార్మసిస్ట్ దస్తగిరి పాల్గొన్నారు.


బెడ్, వీల్‌చైర్‌ను అందజేస్తున్న అమర్నాథ్‌రెడ్డి

ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి రాచమల్లు పరామర్శ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మైదుకూరు శాసనసభ్యులు ఎస్.రఘురామిరెడ్డిని స్థానికంగా ఆయన స్వగృహంలో సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పరా మర్శించారు. రఘురామిరెడ్డి ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ మంగళ వారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన మార్కెట్ భూమిపూజ కార్య క్రమానికి రావాలని కోరారు. మీరు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఉం డాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ కల్లూరు నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

అన్ని హంగులతో ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణం

- ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందులలో అన్ని హంగులతో నూతనంగా ఆర్‌టిసి బస్టాండ్‌ను నిర్మిస్తున్నామని ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.34 కోట్ల వ్యయంతో పట్టణంలోని ముద్దనూరు రోడ్డు సమీపంలో నిర్మిస్తున్న బస్టాండు నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు డిసెంబర్‌కు పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిసి డిఎం ఉమా మహేశ్వర్ రెడ్డి, కాంట్రాక్టర్ సుధా, కోడి రమణ, ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎపి శాసనమండలికి సంబంధించి 2023లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం కడప-కర్నూలు-అనంతపురం జిల్లాల టిడిపి బలపరచిన అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక మాజీ శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డిని, కోర్టు పరిధిలో ఉన్న పలువురు న్యాయవాదులను కలసి తనకు మద్దతు తెలపవలసిందిగా అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజుతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కెజిబివిలో రూమ్ టు రీడ్ ప్రారంభం

ప్రజాశక్తి -చాపాడు

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో రూమ్ టు రీడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ మేరకు సోమవారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి నాగేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా ఆరు కస్తూర్బా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారం భించిందన్నారు. ప్రత్యేక బోధన కోసం ప్రభుత్వం రూం టు రీడ్ కార్య క్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యా ర్థులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్య క్రమంలో ఎంపిపి లక్ష్మ మయ్య, జడ్‌పిటిసి భర్త శాంతరాజు, ఎంఇఒ రవిశంకర్, కార్తీక్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పాఠ శాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.